
కాళేశ్వరంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

ఆరు గ్యారెంటీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్‌ను ఓడిద్దాం

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

కాళేశ్వరం, మే 9: ఆరు గ్యారెంటీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడియ్యాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం కాళేశ్వరంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మోసపూరిత హామీలతో మోసపోయి గోస పడుతున్నామని, ఈ లోక్ సభ ఎన్నికల్లోనైనా వారి మాయమాటలు నమ్మకుండా బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, నాయకులు ఓగేశ్, రాంరెడ్డి, రమేశ్, సాయి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యానేరం

భూపాలపల్లి రూరల్, మే 9 : ప్రైవేట్ దవాఖానల్లో సీ సెక్షన్లు తగ్గించాలని, సాధారణ ప్రసవాలు జరిపించాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ సూచించారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల యాజమాన్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సీ సెక్షన్లు, సాధారణ కాన్పులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ప్రసవాలు, అబార్షన్లు, ఇన్ పేషంట్స్, అవుట్ పేషంట్స్ జాబితా, వారికి ఉన్న జబ్బుల తాలుకా వివరాలు సమోదు చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సమావేశంలో పీవో ఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, పీవో డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి శ్రీదేవి, డీడీఎం మధు, ప్రభాకర్, ప్రైవేట్ దవాఖానల యాజమాన్యం పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు..

ములుగు రూరల్, మే 9 : ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలో చేరాలని, వారి భవిష్యత్‌కు అధ్యాపక బృందం బంగారు బాటలు వేస్తారని కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను పెంచడంలో భాగంగా పూర్వ విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రతి విభాగానికి ఒక అధ్యాపకుడిని నియమించి విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రాముఖ్యతలతో కూడిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కే రజనీలత, డోస్ట్ కోఆర్డినేటర్ ఎం వెంకన్న, అధ్యాపకులు డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ విజిత, డాక్టర్ శంకర్, తేజోలత, శ్రీను, ఎండీ మౌలానా, హెచ్ రమేశ్, ఎస్ రమేశ్, లక్ష్మీ, షరీఫా, రామచందర్, శ్రీను, మహేందర్ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు

ఐదో రోజు 56 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

భూపాలపల్లి రూరల్, మే 9 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో ఐదో రోజు 56మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 2245మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు నమోదు చేసుకున్నారని, ఐదు రోజుల్లో మొత్తం 1949 బ్యాలెట్ ఓట్లు నమోదైనట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు శుక్రవారం ఒక రోజు మాత్రమే అవకాశం ఉందన్నారు.

ఇసుక క్వారీల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ఏటూరునాగారం, మే 9 : మండలంలోని పట్టా భూముల్లో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో గురువారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. నీటి పారుదల శాఖ, మైనింగ్, రెవెన్యూ, టీఎస్ఎండీసీతో పాటు సర్వేయర్లు తనిఖీల్లో పాల్గొన్నారు. పట్టా భూముల్లో ఇసుక తీసేందుకు ముందుగా ఏర్పాటు చేసిన హద్దులను తనిఖీ చేశారు. హద్దులు దాటి ఏమైనా ఇసుక తవ్వకాలు చేపడుతున్నారో పరిశీలించారు. క్వారీలపై అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. తనిఖీల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు హరిప్రసాద్, జయరాజ్, టీఎస్ఎండీసీ పీవో శ్రీధర్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, రామ్మూర్తి, సర్వేయర్లు శైలజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the undersigned **MEGHANI AMINMOHAMMED BADRUDINBHAI** (New name) previously called **MEGHANI AMINMOHMAD BADRUDDIN** (Old name). S/o **MEGHANI BADRUDDIN CHATURBHAI** R/o., H.no: 8-10-64/1, Masoom Ali Street, Opp: Dr Bachu Muralikrishna Hospital, Girmajipet, Warangal, District -506002, TELANGANA solemnly declare.
NTW-17042

CHANGE OF NAME

I, the undersigned **MOHAMMAD RABBANI** (New Name), S/o. **Mohammed Abdul Nabi** previously called **MOHAMMED RABBANI** (Old Name) H.No. 3-4-248/4, New Raipura, Hanamkonda, Hanumakonda Dist., Telangana State- 506 001, INDIA,and solemnly declare.
NTW-17041

CHANGE OF NAME

I, the undersigned **SHAIK FAREETH** (New name) previously called **SHEIK FAREETH** (Old name) S/o. **MOHAMMAD YOUSUF** R/o., H.No. 19-10-299/1A, Shambhunipet, Khila Warangal, Warangal Dist - 506 005, Telangana, India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

I, **GUGULOTH SAHASRA** (Old Name), D/o. **GUGULOTH BABULAL** R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as **GUGULOTH VEDANSHIKA** (New Name) D/o **GUGULOTH BABULAL.**
NTW-5696

CHANGE OF NAME

I, **GUGULOTH SRITHIKA** (Old Name), D/o. **GUGULOTH BABULAL** R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as **GUGULOTH ANVIKA** (New Name) D/o **GUGULOTH BABULAL.**
NTW-5696

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

చిట్యాల(మొగుళ్ళపల్లి) : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

కృష్ణకాలనీ: ప్రచారం చేస్తున్న జనార్దన్ పటేల్

గణపురం : ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

కృష్ణకాలనీ : బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి

- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపు

రేగొండ, మే 9 : ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఓడించి, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ మండలంలోని దామరంచపల్లె, చిన్న కోడెపాక, రాజక్కపల్లె, సుల్తాన్‌పూర్, వెంకటేశ్వర్లుపల్లె గండ్ర జ్యోతి పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కక్ష పూరిత చర్యలకు పాల్పడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, మహేందర్, నర్సింగరావు, రాజిరెడ్డి, సదానందం, ఎంఏ హమీద్ పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్ గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే

చిట్యాల(మొగుళ్ళపల్లి): ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట, పాత ఇస్సిపేట, చింతలపల్లి, బంగ్లాపల్లి, వేములపల్లి, మెట్టుపల్లి, మొట్లపల్లి, పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో గురువారం సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సుధీర్‌కుమార్‌ను మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కాంగ్రెస్‌కు, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమేశ్, జడ్పీటీసీ సదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతిరావు పాల్గొన్నారు.

హస్తాన్ని నమ్మొద్దు.. కమలం మాయలో పడోద్దు

కృష్ణకాలనీ : కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని, బీజేపీ మాయలో పడి మోసపోవద్దని బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్‌పటేల్ అన్నారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ వార్డు ఇన్‌చార్జీల ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటువేసి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, వార్డు ఇన్‌చార్జీలు సెగ్గం సిద్ధు, బుర్ర కుమారస్వామి, నాగు దేవేందర్ రెడ్డి, బీబీచారి, లట్ట రాజబాబు, దుగ్యాల కిషన్ రావు, బుర్ర రమేశ్, మంగళపెల్లి తిరుపతి, చుక్క బాలరాజు, పల్లివేణు, ఎండీ కరీం, రవి, గడ్డం కుమార్‌రెడ్డి, మేకల మల్లేశ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు మేకల రజితామల్లేశ్, ఎడ్ల మౌనికాశ్రీనివాస్, నూనె రాజు, నాగుల శిరీ ష, మాడ కమలాలక్ష్మారెడ్డి, ముంజంపెల్లి మురళీధర్, బానో త్ రజితామల్లేశ్, మంగళపెల్లి తిరుపతి, నాయకులు హరీశ్‌రెడ్డి, బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, రాకేశ్, యుగేంద్రచారి, సింగ నవేణి చిరంజీవి, ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్ గెలుపుకోరుతూ బైక్‌ర్యాలీ

వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యూత్ నాయకుడు పూర్ణయాదవ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుధీర్‌కుమార్ కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు రవి, రంజీత్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం: బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. గురువారం చెల్పూర్ గ్రామంలో ప్రచారం చేశారు. చెల్పూర్ ఊర చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలు తెలుసుకొని మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెల్పూర్ రెండో ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, మాజీ ఎంపీటీసీ దాసరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ రజియా, బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, ప్రధా న కార్యదర్శి డీ సుధాకర్, మండల యూత్ అధ్యక్షుడు ఎం పవన్, సొసైటీ డైరెక్టర్ రామదాసు రాజు, ఆంజాద్ పాషా, సదయ్య, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, దొడ్డె బాబు, సతీశ్, బామండ్లపల్లి కుమార్, నాయకులు రామదాస్ మహేశ్, రజనీకాంత్ పాల్గొన్నారు.

రేగొండ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్, మే 9 : పార్లమెంట ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైందని, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఏఆర్‌వో, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి సెక్టార్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం.. పోలింగ్ స్టేషన్‌లో ఎలాంటి రాతలు ఉండవద్దన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి నేడు(శుక్రవారం) చివరి రోజని తెలిపారు. ఏఆర్‌వో చిత్రామిశ్రా మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ రవాణాకు తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఆర్టీవో సిరాజ్‌ఉర్‌రెహమాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేయాలి
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా

కృష్ణ కాలనీ: పోలింగ్ సామగ్రి పంపిణీకి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలకు సామగ్రి పంపిణీకి సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు. మొత్తం 30 సెక్టార్లుగా విభజించి మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ, సింగరేణి సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు రూరల్ : అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

భూపాలపల్లి రూరల్ : ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సెక్టార్ అధికారులు, పీవోలు, ఏపీవోలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ విధులు నిర్వహించే సెక్టార్ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12న ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు ఇతర సిబ్బంది ఉదయం 6గంటల వరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. రూట్‌మ్యాప్ ప్రకారం ఎన్నికల సిబ్బందిని తరలించడానికి 90ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలను పటిష్ట బందోబస్తు మధ్య రిసెప్షన్ కేంద్రానికి తరలించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో నరేశ్, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలి

భూపాలపల్లి రూరల్, మే 9 : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ల వారీగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో తీసుకుంటున్న భద్రత చర్యలపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ క్రిటికల్, మావో ప్రభావిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిక్షించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లో చోరీ.. దొంగల అరెస్టు

ఏటూరునాగారం, మే 9 : కన్నాయిగూడెం మండలం దేవాదుల పంపు హౌస్ వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈ నెల 3న కాపర్ వైరు దొంగిలించిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు స్థానిక ఏఎస్పీ మహేశ్ గీతే తెలిపారు. గురువారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఏటూరునాగారం సీఐ రాజు మండలంలోని పస్కాపురం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రెండు బైకులపై ఐదుగురు అనుమానాస్పదంగా వెళ్తుండగా వారిని విచారించినట్లు తెలిపారు. విచారణలో దేవాదుల పంపు హౌస్ వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కాపర్ వైర్‌ను దొంగిలించినట్లు తేలిందన్నారు. విద్యుత్ సిబ్బందిని కొట్టి రూ.50వేల విలువైన కాపర్ వైర్‌ను తస్కరించి బోరు నర్సాపూర్‌లో పాత సామాను కొనే దండుగుల లక్ష్మయ్యకు కేజీ రూ. 500 చొప్పున విక్రయించి రూ. 25,500లు పొందినట్లు తెలిపారు. ఆ ఐదుగిరిలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల వినయ్‌కుమార్‌తోపాటు ఎస్‌కే పాషా, పోలుపల్లి సాయికిశోర్, పండి మాధవరావు, బోయిల్ల శశితోపాటు పాత ఇనుప సామాను వ్యాపారి దండుగుల లక్ష్మయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏఎస్పీ వివరించారు.

సీఎంపీఎఫ్ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్

జీడీకే సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరిప చౌరీ

భూపాలపల్లి రూరల్, మే 9 : సీఎంపీఎఫ్ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరిప చౌరీ తెలిపారు. గురువారం భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలోని సమావేశ హాల్‌లో సీఎంపీఎఫ్ త్రైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడీకే సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరిప చౌరీ, వారి బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కార్మికుడికి ఆఫ్‌లైన్ ద్వారా సీ కారెస్ పోర్టల్ ద్వారా సీఎంపీఎఫ్‌ను ఉద్యోగి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, సీకేర్స్ ప్రతినిధి సీతారామరావు, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి రూరల్, మే 9 : వేసవిలో ఉద్యానవన పంటలకు అగ్ని ప్రమాదాలు జరుగకుండా రైతులు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సంజీవరావు గురువారం తెలిపారు. ఈ యేడాది చిట్యాల మండలంలోని రామచంద్రపూర్ శివారులో క్యాతం రాజయ్యకు చెందిన మూడు ఎకరాల మామిడితోటతోపాటు డ్రిప్ పరికరాలు, పైపులు కాలిపోయినట్లు తెలిపారు. కాకర్లపల్లిలో కందకట్ల భిక్షపతికి చెందిన శ్రీగంధం, టేకు, సర్వీ, జామ తోటను గుర్తు తెలియని వ్యక్తులు అంటుపెట్టగా కాలిపోయినట్లు ఆయన తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా రైతులు తోటల చుట్టూ ఫైర్ లైన్ ఏర్పాటు చేసుకోవాలని, తోటల చుట్టూ ఆరు అడుగుల దూరం వరకు ఎండిన ఆకులు, కొమ్మలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగితే అగ్ని మాపక కేంద్రానికి 101 ఫోన్ నంబర్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు.

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కృష్ణకాలనీ, మే 9 : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి కల్పించే సౌకర్యాలపై గురువారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అధ్యక్షతన పంచాయతీ సెక్రటరీలు, బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, పంచాయితీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌కాలనీలో స్థానికుల శ్రమదానం

భూపాలపల్లి రూరల్, మే 9 : భూపాలపల్లి పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం కుప్పలు, తెప్పలుగా పేరుకు పోయాయి. దీంతో దుర్గంధం వ్యాపిస్తోంది. భూపాలపల్లి పట్టణంలోని 29వ వార్డు సుభాష్ కాలనీలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గురువారం సైడ్ డ్రైనేజీలలో పేరుకు పోయిన మట్టిని, చెత్తను తొలగించుకున్నారు. సుభాష్‌కాలనీ భార త్ గ్యాస్ గోదాం లైన్‌లో కల్వర్టుపై సిమెంట్ దిమ్మెలు పగిలి ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసులు రాజయ్య, కత్తి అజయ్, చంద్రయ్య, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

వెంకటాపురం (నూగూరు) : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాంతారావు

వెంకటాపూర్‌లో..

కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

గడపగడపకూ బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల ప్రచారం

ఏటూరునాగారం : మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు గురువారం గడపగడపకూ ప్రచారం చేపట్టారు. మండల కేంద్రంలోని ఆకులవారిఘనపూర్, ఎక్కెల, భూ